
# బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన

- అన్ని వర్గాలకు అందిన సంక్షేమ ఫలాలు
- సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాల్లో అభివృద్ధి
- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అభివృద్ధి దూరం
- జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- తరిగొప్పుల మండలంలో రెండోరోజు ఇంటింటి ప్రచారం
- బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



సోలిపురంలో పోచమ్మ తల్లిని దర్శించుకున్న జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

తరిగొప్పుల, అక్టోబర్ 19: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని, రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగేందుకు బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్సీ, జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. రెండో రోజు మండలంలోని సోలిపురం పోచమ్మతల్లి దేవాలయంలో కొబ్బరికాయ కొట్టి అక్కడి నుంచి సోలిపురం, పోతారం, అక్కరాజుపల్లి, మర్యాపురం, నర్సాపురం, అబ్దుల్‌నాగారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందించి మండలాన్ని సస్యశ్యామలం చేస్తానని చెప్పారు. గతంలో గుక్కెడు తాగునీటి కోసం అల్లాడిపోగా సీఎం కేసీఆర్ ఇంటింటికీ నల్లాల ద్వారా తాగునీటిని అందిస్తున్నారని చెప్పారు. ప్రతి గ్రామానికి వందశాతం సీసీ రోడ్లు, పెండింగ్ పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. కల్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుబీమా, రైతులకు 24 గంటల కరెంట్ వంటి అనేక పథకాలను అమలు చేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్‌దేనని చెప్పారు. సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఎంపీపీ జొన్నగోని హరితా సుదర్శన్ గౌడ్, జడ్పీటీసీ ముద్దసాని పద్మజా వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీలా సంజీవ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్‌మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, మండల కోఆర్డినేటర్ జొన్నగోని కిష్టయ్యగౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బీరెడ్డి జార్జిరెడ్డి, అర్జుల రమ, అమిరిశెట్టి వీరేందర్, దామెర ప్రభుదాస్, బెల్లం రాజు, ఎంపీటీసీలు అర్జుల మధుసూదన్‌రెడ్డి, భూక్యా జూంలాల్‌నాయక్, తుపాకుల మంగ, మండల నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, వంగ బీమయ్య, వంగ రామరాజు, యూత్ నాయకుడు మాల్యాల సుధీర్, పోగుల అశోక్, తుపాకుల సత్తయ్య పాల్గొన్నారు.



అబ్దుల్‌నాగారంలో రాత్రి పల్లాను సన్మానిస్తున్న సర్పంచ్ రమా సంపత్‌రెడ్డి

### నేడు జనగామ మండలంలో ప్రచారం

జనగామ రూరల్: జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పార్టీ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరి గౌడ్ తెలిపారు. ఉదయం 9గంటలకు చీటకోడూర్, 10 గంటలకు చౌడారం, 11 గంటలకు మరిగడి, 12 గంటలకు పెద్దతండా(ఎం)లో ఎన్నికల ప్రచారం ఉంటుందని, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



కడియం శ్రీహరికి శుభాకాంక్షలు తెలుపుతున్న తాటికొండ గ్రామ దళితులు

# 'కడియం'ను గెలిపించుకుంటం

- తాటికొండ ఉప సర్పంచ్ రాములు
- స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థిని కలిసిన గ్రామస్తులు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 19 : నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేసే స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి వెనుక దళిత సామాజికవర్గం ఉందని, ఆయన్ను గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నారని తాటికొండ ఉప సర్పంచ్ మారపాక రాములు అన్నారు. బుధవారం సాయంత్రం హనుమకొండలోని కడియం నివాసంలో వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో తాటికొండ గ్రామ దళితులు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దళితులు, దళిత ఉప కులాలు భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రతి దళితుడు సిద్ధంగా ఉన్నారని కడియంకు రాములు తెలియజేశారు. కడియం మాట్లాడుతూ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరాలని, మూడోసారి కేసీఆర్ సారే సీఎం కావడమే లక్ష్యన్నారు. వార్డు సభ్యులు మారపాక రేణుకా ఎల్లస్వామి, ఎం.ప్రభుదాసు, రాజారపు మల్లయ్య, రాంచందర్, ఎం.జోజి, బొంకూరి యాదగిరి, ఎం.సంపత్, బాణాల సమ్మయ్య, ఎం.బాబు, రాజయ్య, ఆనంధం, అశోక్, ఆశీర్వాదం, కృష్ణ, సుధాకర్, దేవయ్య, యూత్ సభ్యులు మారపాక ప్రశాంత్, రాకేశ్, శ్రీనాథ్, సందీప్, ప్రీతం, రఘువర్మ, అజయ్ పాల్గొన్నారు.

# రూ.కోటీ 91లక్షలు సీజ్

**జిల్లా వ్యాప్తంగా తనిఖీల్లో పట్టుకున్న పోలీసులు**

జనగామ చౌరస్తా, అక్టోబర్ 19 : శాసన సభ ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమలులో భాగంగా జిల్లాలో అక్రమ నగదు, మద్యం రవాణాపై విస్తృత తనిఖీలు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో రూ.కోటీ 91లక్షల 65వేల 950 నగదు, 9.9 గ్రాముల బంగారం, 770 గ్రాముల వెండి, అక్రమంగా నిల్వ చేసిన మద్యం 8,090.41 లీటర్లు, 685 బెల్ట్‌షాపులను సీజ్ చేసినట్లు వివరించారు. పబ్లిక్ ప్రాపర్టీలో రాసిన ఎన్నికల ప్రచార వాల్ రైటింగ్, పోస్టర్లకు సంబంధించి 9,577 కేసులు, ప్రైవేట్ ప్రాపర్టీలో 13,310 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# శివునిపల్లిలో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 19: స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్ చేతులమీదుగా బీ ఫారం అందుకున్న సందర్భంగా మండలంలోని శివునిపల్లిలో ఎంపీటీసీ బూర్ల లతా శంకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించే కడియం గెలుపు కోసం గ్రామస్తులు కంకణబద్ధులై ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు బూర్ల లతా శంకర్, గుర్రం రాజు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బూర్ల శంకర్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు బైరి బాలరాజు, సొసైటీ డైరెక్టర్ తోట సత్యం, ఆరెల్లి అశోక్, బూర్ల రాజు, బూర్ల శ్రీను పాల్గొన్నారు.



శివునిపల్లిలో పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# ఓటరు ఎపిక్ కార్డుల ముద్రణకు చర్యలు

**జాయింట్ సెక్రటరీతో గూగుల్ మీట్‌లో జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య**

జనగామ చౌరస్తా, అక్టోబర్ 19: జిల్లాలో ఓటరు ఎపిక్ కార్డుల ముద్రణకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం జాయింట్ సెక్రటరీ సర్ఫరాజ్ అహ్మద్ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య, సహాయ ఎన్నికల అధికారి సుహాసినితో కలిసి గూగుల్ మీట్‌లో సమీక్షించారు. సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఎపిక్ కార్డుల ముద్రణ త్వరగా పూర్తి చేయాలని, ఎన్నికల అంశాలపై రోజువారీ నివేదిక సమర్పించాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణపై అన్ని విభాగాల నోడల్ అధికారులకు ఇప్పటికే అవసరమైన శిక్షణ పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో అక్రమ నగదు, మద్యం, ఇతర వస్తువుల రవాణాపై ముమ్మర తనిఖీలు చేపట్టి, ఇప్పటివరకు రూ.1 కోటీ 91 లక్షల 65 వేల 950 సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్, ఎన్నికల విభాగం తహసీల్దార్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో రవీందర్ పాల్గొన్నారు.

# కార్యకర్తలే కథానాయకులు కావాలి

- పార్టీ గెలుపుకోసం కష్టపడి పనిచేయాలి
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- బీఆర్ఎస్‌లో చేరిన ఉప్పరగూడెం, వడ్డెకొత్తపల్లి కాంగ్రెస్ నాయకులు



పెద్దవంగరలో మాట్లాడుతున్న మంత్రి దయాకర్‌రావు, చిత్రంలో ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ సుధాకర్‌రావు

పెద్దవంగర, అక్టోబర్19 : బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, బూత్ స్థాయి కమిటీ మెంబర్లు గ్రామాల్లో ప్రతి ఓటరును కలిసి ప్రభుత్వ పథకాలను వివరించి ఓట్లు అభ్యర్థించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచించారు. గురువారం మండల కేంద్రంలో ముఖ్యనాయకులతో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. 60 ఏండ్ల పాలనలో కరెంటు కష్టాలు, ప్రజల బాధలు ఎలా ఉండేవో నేటి తరానికి వివరించాలన్నారు. తెలంగాణ వచ్చాక అభివృద్ధిని.. రాకముందు పరిస్థితులను ప్రతి ఒక్కరికీ వివరించాలని సూచించారు. సీఎం కేసీఆర్ సహకారంతోనే పుష్కలంగా నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అన్ని విధాలా డెవలప్ చేశానన్నారు. ప్రజలు ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. గత ప్రభుత్వాల పాలనలో ప్రతి కార్యాలయం వద్ద బ్రోకర్లు ఉండేవారని, అలాంటి వ్యవస్థకు బీఆర్ఎస్ ప్రభుత్వం స్వస్తి పలికిందన్నారు. రాష్ట్రంలో ఓట్లు అడిగే దమ్మూ..ధైర్యం సీఎం కేసీఆర్‌కే ఉందన్నారు.

### విరుచుకుపడ్డ మంత్రి

'రేవంత్‌రెడ్డి.. నువ్వు ఓ 420వి.. దద్దమ్మవు.. నీలా గా బ్రోకర్ మాటలు నాకు రావు. ప్రజలు నన్ను నమ్మి ఏడు సార్లు గెలిపించారు. నువ్వు ఒకసారి పోటీ చేసిన కాడ మళ్లీ పోటీ చేయవు. ఎందుకంటే ఓడిపోతాననే భయం.. నువ్వో చిల్లర గాడివని దేశమంతా అం టోంది. నీ మాటలు ఎవరూ నమ్మరు. నీ పార్టీ వాళ్లే ని న్ను తిడుతున్నరు.. రూ.10 కోట్లు, రూ.20 కోట్లకు టికెట్లు అమ్ముకున్నవు.. నువ్వొచ్చినంకనే కాంగ్రెస్ నాశనమైందని మీపార్టీ వాళ్లే అంటున్నరు' అని మంత్రి ఎర్రబెల్లి టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. 'ఓటుకు నోటు కేసులో జైలుకు పోయి వచ్చినోడు రాసేస్తే నువ్వు చదువుతున్న రాహుల్ గాంధీ.. నీకు కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఏం తెలుసు?, సింగరేణి గురించి ఏం తెలుసు?, మీ 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఇలాంటి ప్రాజెక్ట్ ఎక్కడైనా కట్టారా...?, కాళేశ్వరం ప్రాజెక్ట్ విలువ కూడా నీకు తెలియదు.. రూ.లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుంది?, ఎవరో రాసిస్తే మాట్లాడటం కా దు. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూసి మాట్లాడు' అని రాహులగాంధీ వ్యాఖ్య విరుచుకుపడ్డారు.

### ఎన్నికల టూరిస్టులను నమ్మొద్దు

**రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్‌రావు**

ఎన్నికల టూరిస్టులను నమ్మొద్దని, గ్రామాల్లోకి వచ్చే వారికి తగిన గుణపాఠం చెప్పి పంపాలని ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ సుధాకర్‌రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్‌తోనే ప్రతి పల్లె, తండా అభివృద్ధి చెందిందన్నారు. ఉప్పరగూడెం, వడ్డెకొత్తపల్లి కాంగ్రెస్ నాయకులు బైన రామూజ్యోతి, ముస్కు అశోక్‌అశ్విని, సాంబరాజు, గ్యార వెంకన్న, దుంపల రఘు, మద్దెల శోభన్‌బాబు, పల్లె రాజు, దంతాలపల్లి సుందర్ బీఆర్ఎస్‌లో చేరగా, వారికి మంత్రి, సుధాకర్‌రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల ఇన్‌చార్జి గోపాల్‌రావు, పాలకుర్తి దేవస్థాన, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, మాజీ జడ్పీటీసీ కమలాకర్, మండల మాజీ అధ్యక్షులు యాదగిరిరావు, సోమనర్సింహారెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ సోమారెడ్డి, నాయకులు సుధీర్‌కుమార్, శ్రీనివాస్, సునీల్‌రెడ్డి, విజయ్‌పాల్‌రెడ్డి, మనోహర్‌గౌడ్, సమ్మయ్య, సుధాకర్, లింగమూర్తి, జ్ఞానేశ్వరాచారి, వెంకన్న, రాజుయాదవ్, వెంకట్రామయ్య,విక్రమ్‌రెడ్డి, గంగాధర్‌యాదవ్, రవి, యూ త్ నాయకులు హరీశ్‌యాదవ్, అనుదీప్, రామ్మూర్తి, యాకన్న పాల్గొన్నారు.